# విశ్వాసులు కలిసి పని చేయడానికి దేవుడు సహాయం చేస్తాడు

## సరియైన నాయకత్వ లక్షణాలను పిల్లలకు బోధించండి

క్రింది వాటి నుండి పిల్లలకు తగిన కార్యక్రమాన్ని లేదా కార్యక్రమాలను ఎన్నుకొండి.

**ప్రార్థన :** "దేవా ఒక్క శరీరంవలె మేమందరం కలిసి క్రమంగా పని చేయడానికి సహాయంచేయి."



**నెహెమ్యా ఇలా అన్నాడు. "మీరెక్కడ బూర శబ్దం వింటారో అక్కడికి రండి మన దేవుడు మన పక్షాన యుద్ధం చేస్తాడు."**

ఒక బూర **పటం గీయండి**

- ఇశ్రాయేలీయులు ఉపయోగించే బూరలు కేవలం లోపల బోలుగా ఉండే గొర్రె కొమ్ములని వివరించండి.
- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడేలా చూడండి.
- పిల్లలు తమ పటాలను ఆరాధన సమయంలో పెద్దలకు చూపించి, దేవుడు తన ప్రజలను ఐక్యతతో పనిచేసేలా నడిపించడానికి దైవభక్తిగల నాయకులను ఎలా వాడుకొంటాడో ఈ పటాలు వివరిస్తాయి అని చెప్పాలి.

ఒక పెద్ద బిడ్డ లేదా టీచర్ నెహెమ్యా 4:1-23 నుండి నెహెమ్యా కథను చెప్పాలి లేదా చదవాలి. దేవునికి మహిమ తెచ్చిన ఒక గొప్ప ఆలయ నిర్మాణ కార్యాన్ని నెరవేర్చడానికి దైవభక్తిగల ఒక మంచి నాయకుడు తన ప్రజలను ఏ విధంగా క్రమపర్చి నడిపించాడో ముందు వినమని పిల్లలను కోరండి.

కథ చెప్పిన తర్వాత ఈ ప్రశ్నలడగండి. *(ఒకవేళ పిల్లలు జవాబులు చెప్పలేకపోతేనే మీరు జవాబు చెప్పండి)*

- యెరూషలేం నగరం చుట్టూ ఉన్న గోడను గూర్చి శత్రువులేమన్నారు *(2వ వచనం చూడండి)*
- అతని శత్రువులతన్ని భయపెట్టినప్పుడు నెహెమ్యా సహాయం కొరకు ఎవరి దగ్గరికెళ్ళాడు? *(9వ వచనం)*
- దేవునికి ప్రార్థించిన తర్వాత గోడను కాపాడడానికి నెహెమ్యా ఏం చేశాడు? *(13వ వచనం)*
- గోడమీద ఇశ్రాయేలీయులు ఏ విధంగా కష్టపడి పనిచేశారు? *(16వ వచనం చూడండి)*
- ప్రజలు పనిచేస్తున్నప్పుడు నెహెమ్యా ఏం చేశాడు? *(23వ వచనం)*
- హృదయపూర్వకంగా పనిచేయడానికి నెహెమ్యా ప్రజలనేవిధంగా ప్రోత్సహించాడు? *(నెహెమ్యా ప్రజలందరు ప్రార్థించేలా చూశాడు. తర్వాత వారు ఒక క్రమబద్ధమైన విధానంలో పనిచేసేలా ప్రణాళిక రూపొందించాడు. వారికి దేవుని శక్తిని జ్ఞాపకంచేస్తూ కష్టపడి పనిచేసే నాయకునికి ఒక మాదిరిగా నిలిచాడు)*

నెహెమ్యా 4:1-23 నుండి నెహెమ్యా కథను **నాటికగా ప్రదర్శించండి.**

- పిల్లలు నాటికను ప్రదర్శించడానికి ఆరాధన నడిపించే నాయకున్ని సంప్రదించి ఏర్పాట్లు చేయండి. పిల్లలతో కలిసి నాటికను సిద్ధపర్చడానికి మీ సమయాన్ని కొంత వినియోగించండి. పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడేలా చూడండి.
- **పెద్ద పిల్లలు** లేదా పెద్ద వారు క్రింది పాత్రలు ధరించాలి.
  **కథకుడు :** కథను సంక్షిప్తంగా చెప్పి పిల్లలు ఎప్పుడు ఏం చెప్పాలో ఏం చేయాలో జ్ఞాపకం చేయాలి.
  **నెహెమ్యా :** ఒక చేతిలో కత్తిని మరొక చేతిలో ఒక పనిముట్టును (సుత్తె వంటిది) పట్టుకోవాలి.
- **చిన్న పిల్లలు** క్రింది పాత్రలు ధరించాలి.
  **ఇశ్రాయేలీయులు :** ఒక చేతిలో ఇటుక, మరొక చేతిలో ఈటె పట్టుకోవాలి.
  **శత్రువులు :** ఆయుధాలు పట్టుకోవాలి.

**కథకుడు :** 1, 2 వచనాల నుండి కథలోని మొదటి భాగం చెప్పాలి.

**ఇశ్రాయేలీయులు :** గోడను కడుతున్నట్టుగా అభినయించాలి.

**కథకుడు :** నెహెమ్యా మరియు ఇశ్రాయేలీయులు యెరూషలేం పట్టణం చుట్టూ గోడ కడుతున్నారు. వారి శత్రువులు వారిని ఎగతాళి చేస్తున్నారు. వారేమంటున్నారో వినండి.

**శత్రువులు :** నవ్వుతూ ఎగతాళగా, ఆ పిచ్చియూదులు ఏం కడుతున్నారు? అది గోడనా? రాళ్ళకుప్పలా కనిపిస్తుంది. ఒక్క నక్కతన్నినా అది కూలిపోతుంది.

**కథకుడు :** 6–14 వచనాల నుండి కథలోని రెండ భాగం చెప్పాలి. తర్వాత "నెహెమ్యా ఏమంటున్నాడో వినండి" అనాలి.

**నెహెమ్యా :** మొదట మనందరం కలిసి దేవున్ని సహాయం చేయమని కోరుదాం. "దేవా నీ కొరకు ఈ కార్యాన్ని పూర్తి చేయడానికి మాకు సహాయం చేయి" అని ఆ తర్వాత ప్రజలతో "మీరు శత్రువుల మాటలను పట్టించుకో వద్దు ఈ పనిని ప్రణాళికా బద్ధంగా చేద్దాం దేవుని కొరకు పని చేద్దాం" అనాలి.

**ఇశ్రాయేలీయులు :** మేం మా హృదయపూర్వకంగా పనిచేస్తాం. తర్వాత ఒకరితో ఒకరు "నీవు ఇంత వరకు గోడను కట్టు అక్కడి నుండి నేను కడతాను"

**కథకుడు :** 15–23 వచనాల నుండి కథలోని మూడవ భాగం చెప్పాలి. తర్వాత "నెహెమ్యా ఏమంటున్నాడో వినండి" అనాలి.

**నెహెమ్యా :** ప్రతి ఒక్కరు మీ ఆయుధాలను సిద్ధంగా ఉంచుకొండి. మీకు బూర శబ్దం వినబడగానే, అది వినబడిన చోటికి వచ్చి గోడను కాపాడడంలో సహాయం చేయండి. ఎప్పటికీ అప్రమత్తంగా, సిద్ధంగా ఉండండి. మనందరం ఒక చేతితో కత్తి పట్టుకొని ఒక చేత్తో పనిచేద్దాం.

**ఇశ్రాయేలీయులు :** "చూడండి గోడ ఎంత బలంగా ఉందో" "కట్టడం దాదాపుగా పూర్తయిపోయింది"
నెహెమ్యా ఎంత కష్టపడి పనిచేస్తున్నాడో చూడండి.
అతడు మనకు మంచి మాదిరి

**కథకుడు :** ప్రదర్శనలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు తెలిపాలి.

ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే పైన ఇవ్వబడిన ప్రశ్నలను కూడ వారు పెద్దలనడగవచ్చు.

**కవిత :** నలుగురు పిల్లలు కీర్తన 2:1–2 మరియు 10–11 వచనాలను ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున కంఠతా చెప్పాలి.

ఒక గొప్ప కార్యాన్ని దేవుని కొరకు కలిసికట్టుగా చేయడానికి నెహెమ్యా వంటి నాయకులు అవసమైన సందర్భాలను ఉదాహరణగా చెప్పండి. అని ప్రశ్నించండి. (పిల్లలు ఉదాహరణలు చెప్పేలా చూడండి)



**కంఠత వాక్యం :** యోహాను 17:23

పెద్ద పిల్లలు యేసు కొరకు కలిసి పనిచేయడం అనే అంశం మీద పాటలు, కవితలు, నాటికలు వ్రాయవచ్చు.

**ప్రార్థన :** "ప్రియమైన ప్రభువా నీవు అందరికీ రాజువు నిన్నెవరూ ఓడించలేరు. నీ సహాయంతో మేము ఏ సమస్యనైనా ఎదుర్కొనగలం ఒకరికొకరం సహాయపడగలం. ఏ సమయంలోనైనా మొదట నీ సహాయాన్ని అడగడానికి నేర్పించు. మా హృదయపూర్వకంగా నిన్ను సేవించడానికి మాకు సహాయం చేయి."

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net